


మంగళాకందూర్

ఆదివారం సాయంత్రం ఐదు గంటలకంతా వంట ముగించి, భర్తకు చపాతీలకు గాను పిండి కలిపి గిన్నెలో పెట్టి మూత వుంచింది సీత. పిల్లలను ముస్తాబు చేసి తనూ తయారయింది. ప్రొద్దుట ప్రక్కింటి కామాక్షి సాయంత్రం సినిమా కెళ్దామని కబురు చేసింది. అది ఆఖరు రోజనీ, సినిమా చాలా బాగుంటుందనీ, తను మూడో మారు చూస్తున్నాననీ, తప్పక రమ్మని మరీమరీ చెప్పి పంపింది. సీతకు కూడ వెళ్దామనే వుంది కాని భర్త ఏమంటాడోనని బెదురుగ వుంది. ప్రొద్దుటే అడిగి నిరాశ చెందటమెందుకని పనంతా ముగించుకొని ఆఖరు క్షణంలో అడగటానికి సిద్ధమయింది.

ముందు గదిలో పేపరు చదువుకొంటున్న భర్త దగ్గరికి వెళ్ళింది. ఎలా ప్రారంభించాలో తెలియులేదు. చిన్నగ దగ్గి చూసినా, ప్రయోజనం లేకపోయింది.

"ఏమండీ!"

"ఊ ...ఏమిటి?" పేపరులో నుండి మొహం బయటికి పెట్టి అడిగాడు.

"మరే.... కామాక్షి వాళ్ళు సినిమాకు వెళ్తున్నారట"

"అయితే నన్నేం చేయమంటావ్? వారిని దిగబెట్టి రమ్మంటావా?"

"అది కాదండీ. నన్ను కూడ రమ్మన్నారు. పిల్లలు కూడ సరదా పడ్తున్నారు. వారికి ఇవాళ సెలవు కూడాను."

"ఓ. హో... ఆదివారం సెలవని నాకు క్రొత్తగ చెబుతున్నావే? ఈ సినిమా పిచ్చి వారికి కూడ నేర్పేట్టున్నావ్.... కుదురంగ ఇంటిపట్టు నుండక సినిమా అట—సినిమా!"

"ఈ సినిమా చాలా బాగుందని... అందరూ చెబుతున్నారు. పైగా 25 వారాలుగా ఆడుతోంది."

"మాటకు మాట సమాధానం చెబుతున్నావ్ మతి గానీ పోయిందా ఏమిటి? వద్దంటుంటుంటే నీక్కాదూ? ఏమున్నాయి సినిమాలలో? కౌగిలింతలూ, ప్రేమ పాటలు, ప్రేమ సన్నివేశాలూ! అవి చూసి ఈ బుద్ధిలేని ఆడవారు తమ భర్తలు అలా వుండటం లేదని వాపోవటం."

"ఇదలాంటి ప్రేమ కథ కాదని చెప్పారండి."

"అందుకే అన్నారు పెద్దలు ఎవరి హద్దుల్లో వారి నుంచాలని. లేకపోతే ఇదిగో! ఇలానే ధైర్యంగా సమాధానాలు చెబుతారు."

"అది కాదండి. కామాక్షి రమ్మని మరీ మరీ చెప్పింది. మేము పనులన్నీ ముగించుకొన్నాం. పిల్లలుకూడ తయారు!" భయంగా చెప్పుకుపోతూ వుంది సీత.

"యూ....రాస్కెల్! ఎంత సాహసం నీకు! వద్దని చెబుతుంటే మరీ మరీ విసిగిస్తావే? నాకు తెలీమా? ఎప్పుడు ఏ సినిమాకు మిమ్మల్ని పంపాలో! ఇంట్లో నన్ను ఓ క్షణం వుండనిచ్చేట్టు లేదు నీవు. ఇవాళ క్లబ్ నుండి సినిమాకు వెళ్ళి పది గంటలకొస్తాను. రోజులాగ 9 గంటలకు కాల్చకు రొట్టెలు. నేను వచ్చిన తర్వాత వేడిగా చెయ్" అని ఆర్డర్ ఇచ్చి పేపరు సీత ముఖాన కొట్టి విసురుగా వెళ్ళిపోయాడు రామారావ్ నామధేయుడూ, రావణాసుర ప్రవర్తనుడూ అయిన సీత భర్త.

భర్త కఠిన మనస్తత్వానికి సీత కళ్ళలో నీరు ఎప్పుడో ఇంకిపోయాయి. సినిమాకు రాటం లేదని పిల్లలతో కామాక్షికి కబురు చేసి, పిల్లల చేతుల్లో నాలుగు బిళ్ళలు పెట్టి వాళ్ళను ఆటకు పంపించింది. ఇంట్లో చేసే పనేమి లేక హాల్లో జాజిపందిరి క్రింద కూచొని తన మెతకతనానికి చింతిల్లసాగింది. తనెందుకిలా పిరికిగా తయారయింది! తనిప్పుడు సినిమాకెళ్తే

ఏం చేయగలదు భర్త? నాలుగు తన్ని నోటికొచ్చిన తిట్లు ఏకరువు పెడ్తాడు. అంతేగా! దానికి తను భయపడట మెందుకు? తనకేవీ క్రొత్త కాదే! ... చిన్నప్పటినుండి సవతితల్లితో, పెళ్ళయిన కొన్నేళ్ళు అత్తా, ఆడబిడ్డలతో! ఇప్పుడు భర్తతో! అలవాటయిన దెబ్బలూ! తిట్లూ! మరెందుకు ముందంజ వేయలేకపోతోంది? ఒకవేళ మెడపట్టి గెంటేస్తే, పుట్టింట్లో సవతితల్లి పోరని భయమా? తను బట్టలు కుట్టి,నాలుగు ప్రైవేట్లు చెప్పుకొని బ్రతక గలదు, తను పెరిగిన వాతావరణ ప్రభావం వల్ల తెగించే ధైర్యసాహసాలు లేవు. పిరికితనం నానాటికీ తనలో పెరుగు తోంది.హింసామూర్తి అయిన సవతితల్లి, దయావిహీనులైన అత్తా, ఆడబిడ్డలు; కఠినుడూ, కోపిష్టి అయిన భర్త! ... వీరందరి చేతుల్లో నలిగి మరీ మెతక దయింది తను. తనకు చావు తప్ప మరో మార్గం లేదు. పిల్లలను వదులుకొనే ధైర్యం లేక విరాగిలా బ్రతుకుతూ వుంది సీత.

* * *

"అలా కెలుకుతున్నావే? మసాలా అటుకులు బాగులేవా?"

"అదికాదు కాంతీ! ఏదో రకంగా వుందే. మసాలా ఎక్కువయిందను కొంటాను. జీడిపప్పు నెయ్యి బాగా వేశావు. వదలలేను....తినలేను."

"ఫరవాలేదు. వదిలెయ్యి. బలవంతంగా తినడమెందుకు?"

"థ్యాంక్స్. వదిలినందుకు ఏమీ అనుకోవద్దు. మరిదిగారికెలా పెడ్తావ్ వీటిని? మనమే తినలేకపోయాం. ఆయన మాత్రం ఎలా తింటారే? నాలుగు పకోడీ లయినా చేస్తే బాగుంటుందేమో."

"ఆ దిగులు నీకు అక్కర లేదు. ఆయన తినేలా నేను చేస్తాగా."

"ఎలా తింటాడే బాబూ!"

"చూస్తావుగా మన తడాఖా."

అక్కా, చెల్లెలు కబుర్లలో వుంటు గానే హడావిడిగా ఆఫీసునుండి వచ్చాడు మోహన్,

"సారీ కాంతి. ఆలస్యమయింది. నా కోసం కాచుకోవద్దని ఫోన్ చేశానుగా మీరు టిఫెన్ ముగించారా లేదా?"

"మా దంతా అయింది మీరే తినాలిక"

"అయితే ఫరవాలేదు. నేను కాస్సేపు పేపరు తిరగేసి తింటాను."

"పోనీ మీరు పేపరు చూస్తూ వుండండి. నేను మీకు నోట్లో పెడుతుంటాను."

"అంతకంటేనా!"

"చూస్తూండ"మని కళ్ళతోనే అక్కకు సైగ చేసింది కాంతి. ఆ మాట, ఈ మాట చెబుతూ రెండు ప్లేట్ల అటుకులు ఖాళీ చేయించింది భర్తతో. తినడం అయిన తర్వాత,అక్కా,చెల్లెలు ఫక్కున నవ్వడం చూసి ఆశ్చర్యపోయాడు మోహన్."

"అటుకు లెలా వున్నాయండి వదిన గారూ?"

"బాగానే వున్నాయ్. ఎందుకలా అడుగుతున్నారు?"

"మరేం లేదండీ, మేము అరప్లేటు కూడ ఖాళీచేయలేకపోయాం మీరు రెండు ప్లేట్ల అటుకులు ఐదునిమిషాల్లో ఖాళీచేస్తే నవ్వు ఆగిందికాదు."

శాంతిని చూశాడు మోహన్. కొంచె నవ్వుతో కనిపించింది.

"అందుకేనా ఎప్పుడడిగినా నోట్లో పెట్టింది! ఇవాళ అడగనిదే టిఫెన్ పెట్టి తొంది కొట్టింది." ఏమోనండి వదిన గారూ! శాంతి తనచేతితో విషం ఇచ్చినా నాకు అమృతంలా గుంటుంది."

"ఛ.... ఏవేం మాటలండీ."

"నన్ను చెప్పనియ్ శాంతి. అందుకే వదిన నేనెప్పుడూ అన్నంకూడ కలిపి నోట్లో పెట్టమంటాను. కాని మీ చెల్లి వుంది చూశావా, భలే గడుసు—పిల్లలున్నారనీ, పనివా రున్నారని తప్పించుకొంటుంది. కానీ, ఇదిగో....ఇలా ఏదైనా కూర. టిఫెన్ కుదరనప్పుడు తీయని మాటలతో ఖాళీ చేయిస్తుంది. నేనో మొదిద్దాయిని, నోట్లో పెట్టుంది - అదే పద్దవేలని అన్నీ మరచిపోయి ఆలోచన లేకుండా తినేస్తుంటాను."

"మా శాంతి చాలా అదృష్టవంతురాలు."

"చాలా పెద్ద లెక్చర్ ఇచ్చారు గాని. పిల్లలను అలా షికారుకు తీసికెళ్ళండి. ఇవాళ మనం రావడం కుదరదు! అక్కయ్యకు మీపై చాడీలు ఎన్నోచెప్పాలి."

మోహన్ ను, పిల్లలను బయటకుపంపి అక్కదగ్గరికి వచ్చింది శాంతి.


"ఇప్పుడు చెప్పు. ఎలా వుంది మన వ్యవహారం?"

"పోవే కొంటె. రుచిలేని అటుకులు తినిపించావ్ ఆయనతో."

"దానిలో ఏమి తప్పుందో నేనాకు చెప్పు. అన్నీ బలమైన పదార్థాలేగా, ఇక రుచి మాట-ఆయనకు రుచిగ లేకపోతే. రెండు ప్లేట్ల అటుకులు ఏక బిగిని ఖాళీ చేస్తారంటావా?"

"బానే నీవు తినిపించే తీరులోనే వుంది గొప్పదనం. నీపెంటు ఎంత ప్రేమ! ఆరాధన! అతని కళ్ళలో, వచ్చినప్పటి నుంచి చూస్తున్నాగా నీకొంగుకు ముడేసుకొన్నావ్ అతనిని. ఎంతజాణవే శాంతా?"

"నా గొప్పతనం ఏమీ లేదక్కా ఇందులో, వారు ప్రేమమూర్తులు. వారి స్వభావమే అంత. దానిని నేను జాగ్రత్తగ కాపాడుకొంటున్నాను. ఎవరినీ పల్లెత్తి మాట అనరు. అస లాయనకు కోపం అనేదితెలుసా? అనిపిస్తుంది. ఆయన కోపగించుకొని నాలుగు అంటె నా కెంతో బరువు తగ్గుతుందని పిస్తుందొక్కసారి. నే నేదైనా చేస్తా ననుకో, అందరిలా ఆయన కోపగిస్తే నా కెంతో తేలికగా వుంది ఆ తప్పు నప్పుడే మరచిపోగలను. కాని ఆయన అలా చేయరుగా? అందుకే




...తప్పు పదేపదే నన్ను వెంటాడి శాంతి లేకుండా చేస్తుంది నాకు.''

"ఎంత పిచ్చిదానివే నీవు!''

'నిజమేనేమో! ఓ మారేమయిందో తెలుసా? ఆ మధ్య వారికి కొన్ని రోజులు పేకాట పిచ్చి పట్టిందిలే. ఒక ఆదివారం క్లబ్ నుంచి తొందరగా రమ్మని చెప్పినా రాలేదు. కోపంతో ఇంటికి తాళాలు వేసి, వాటిని పనివాడికిచ్చి క్లబ్‌లో ఆయన కిమ్మని చెప్పి నేను పిల్లలూ సినిమాకు వెళ్ళిపోయాం. కోపంలో అలా చేశానే గాని తర్వాత చాలా బాధపడ్డాను. ఏమి అనుకొంటారో! క్లబ్‌లో నలుగు రెదురుగా అవమానంగా ఫీల్ అవుతారేమో! ఈ మారు ఆయనకు తప్పకుండా కోపం వస్తుంది. నేను చేసిన పనికి క్షమాపణ ఎలా కోరాలో ఆలోచిస్తూ వుండిపోయి సినిమాకూడ సరిగా చూడలేకపోయాను. కాస్సేపటికి నా ప్రక్క కుర్చీలో ఏదో అలికిడైతే చూద్దునుకదా! మీ మరిదిగారు! క్షణం ఆశ్చర్యపోయాను. వారు మెల్లిగ అన్నారు కదా 'క్షమించు శాంతి! కోపం వచ్చిందా రానందుకు. ఏం చేయాలి చెప్పు. ఆట మధ్యలో ఓడిపోయి వస్తే డబ్బు పోతుందని భయపడ్డా వంటారు. గెలిచి వస్తే డబ్బు తీసుకొని వెళ్తున్నానని గేలి చేస్తారు. ఇక ఎప్పుడూ ఆ పేకాటకుపోయి నీ మనసు బాధపెట్టను. నీవు మంచిపని చేశావు సినిమాకు వచ్చి నా కోసం కాచు కొనివుంటే విసుగెత్తేది నీకు. ఆయనలా అంటుంటే నేనెలా అయిపోయానో అప్పుడు నీకెలా చెప్పను. అది క్లబ్బు అయివుంటే క్షమించండని ఆయన పాదాలను నా కన్నీళ్ళతో అభిషేకం చేసేదానను. 'నేను ఈ సినిమాకే వచ్చానని మీకెలా తెలుసంటే, నీ అభిరుచి నాకు మాత్రం తెలియదా?' అని రకీమని జవా

మిచ్చారు. అప్పుడు చెప్పు ఆయన కెలా కోపం తెప్పించాలి."

"ఛీ. నీ కొంటె బుద్ధులు పోవు కానూ! అందరూ కోపధారి భర్తలతో వేగడం కష్టం అనుకొంటే, నీవు శాంత మూర్తిని రెచ్చగొట్టాలని చూస్తున్నావు"

"అది కాదు సీతక్కా! ఆయన ఆ వేళ నాలుగు తిట్లు ప్రసాదించి వుంటే ఆ సంఘటనను అప్పుడే మరచిపోయి వుండేదాన్ని ఇప్పుడు చూడు. పదేపదే అది నాకు జ్ఞాపకం వచ్చి నేను చేసిన సిగ్గుమాలిన పనికి బాధ పడ్తుంటాను"

పిన్నికూతురు శాంతి అదృష్టానికి మురిసి పోయింది సీత. సీతకు, తన భర్తకు, శాంతి భర్తకు ఎంత తేడా!

* * *

"అమ్మగారు ఎక్కడ్రా రంగా?"

"బయటికి వెళ్ళారండి. తమకొస్తే టిఫెను, కాఫీ ఇచ్చి నన్ను వెళ్ళమన్నారండి. తెమ్మంటారా బాబు టిఫెన్?"

"ఇప్పుడొద్దులే! ఆ బల్లమీద వుంచి నీవు వెళ్ళు పిల్లలు కనిపించటం లేదు. ఆటల కెళ్ళారా?"

"శర్మగారింటి కెళ్ళారండి. ఇవాళ అక్కడే చదువుకొంటారట. నన్ను ఫోంచేసి వచ్చేటప్పుడు తీసుకు రమ్మన్నారండి పిల్లలను."

"సరే అయితే నీవు వెళ్ళు."

పెద్దగ నిట్టూర్చాడు సత్యమూర్తి. రోజూ ఇదే పరిస అలసిపోయి ఆఫీసు నుండి వస్తే ఇంట్లో ఎవరయ్యేది ఆదరణతో తన అలసటను పోగొట్టే సతీమణి కాదు—డబుతో ఆత్మీయత కనబర్చే నౌకర్లు! గృహిణి స్వయంగా అందిస్తే కాఫీ తాగుతూ, చక్కగ కబుర్లతో సాయంత్రాలు గడపాలని వుంటుంది తనకు కాని విజయకు—చదువుకొన్న విజయకు ఇది నచ్చదు. "సాయంత్రం క్లబ్‌కు వెళ్ళక మగవాళ్ళిక్కడైనా ఇంట్లో వుంటే తోచదే మీకెలా మనసవు తుంది" అంటూ చికాకు పడుతుంది... ఒక్క రోజైనా తనొచ్చినప్పుడు ఇంట్లో వుండదు. పిల్లలు మాత్రం సాయంత్రం ఆరు గంటలకెల్లా ఇంటికొచ్చి బుద్ధిగ చదువుకొంటారు. తనకదే తృప్తి.. తల్లిగ విజయ తన బాధ్యతను విస్మరించినా పిల్లలు మాత్రం బుద్ధిగ చదువు కొని పైకొస్తున్నారు.

అయినా విజయకి అంత మంకు ఏమిటో? తనెంత నచ్చచెప్పినా, బతిమాలినా, కోపగించుకొన్నా అర్థం చేసు కోదే! పెరిగిన వాతావరణ ప్రభావం అది. ఒక్కతే కూతురని మరీ గారాబం చేసి పాడు చేశారు. అనవసరమైన స్వేచ్ఛ. స్వాతంత్ర్యం. ఆత్మ గౌరవం. అభి మానం. వ్యక్తిత్వం అంటూ కూచొం టుంది. పనివాళ్ళ ఎదురుగ తను కోప గించుకోరాదట. తను బాధ్యతతో అన్నీ చక్కదిద్దుకొంటే అనాలసిన అవసరం తనకేదుకు కలుగుతుంది? మరీ పిచ్చెక్కి పోతే తను విజయను 'మీరు' అని మన్నిస్తేగాని ఆమె తనను 'మీరు' అన దట! ఇదెక్కడి సమానత్వం!

ఓరోజు కోపమొచ్చి తను 'నోర్మూయ్' అన్నాడు. కాని విజయ 'దగ్గరికొస్తే మూస్తాను' అని అంటుందా? ఎంత

పోగరు! తనకు బాగా కోపమొచ్చి చెంప చెళ్ళుమనిపించాడు. అంతే! పిల్లలను తీసుకొని పుట్టింటికెళ్ళి పోయింది.

అసలు ఆ వేళ జరిగిన సంగతి ఏమిటంటే, తను ఆఫీసుకు అర్జెంటుగ వెళ్ళవలసి వచ్చింది త్వరగా డ్రెస్ అవాలని చూస్తే, ఒక్క పాంటూ సక్రమంగా లేదు, గుండీలు పోవటమో, కాజాలు సరిగ లేకపోవటమో, ఇస్త్రీ లేకపోవటమో జరిగింది. అందుకే కోపమొచ్చి "ఇంటో వుండి ఆ మాత్రం చూసుకోలేవా? ప్రొద్దస్తమానం స్నేహితులు, షికార్లు, సినిమాలు, పట్టుపంతలూ అంటూ వెళ్ళేదాని కన్నా ఇంట్లో వుండినాకు, పిల్లలకు సదుపాయాలు చూడలేవా!" అని అన్నమాట నిజమే!.... ఇందులో కాసిమాట ఏముంది! గృహిణిగ విజయకు ఆ మాత్రం బాధ్యత లేదా? కాని ఆమెకు కోపం వచ్చింది. "మీ గుడ్డల విషయం మీరు చూసుకోలేరా? రోజూ సాయంత్రం మీరు ఇంట్లో వుండి చేసేదేముంది? పనికిమాలిన ఆ పేపర్ చూడడమేగా" అని విసురుగ అంది. తప్పు చేసింది చాలక పైగా దబాయింపు కూడానా! అందుకే కోపంతో తను 'నోర్ముయ్' అన్నాడు. ఈ కాసింత దానికి పుట్టింటికెళ్ళి పోవడమే!

తర్వాత తను బాగా ఆలోచించి ఇద్దరి మధ్య సున్నితమైన పిల్లల మనసు, చదువు, భవిష్యత్ పాడవటం ఇష్టం లేక విజయతో రాజీపడి ఇంటికి తీసుకొచ్చాడు. తన బలహీనత తెలుసుకొని ఇంకా పెచ్చేగి పోతోంది.

అన్నగారి అసరా వుంది కదా అని తనను చులకన చేస్తోంది. అక్కడికెళ్ళి పాపం—ఆ అమ్మాయి-సీతపై పెత్తనం చలాయించడమేగా చేస్త. స్వేచ్ఛ, స్వాతంత్ర్యం అని అరచి గీపెట్టే విజయ సీతకు ఆ ఇంట్లో భర్తవల్ల లభించే గౌరవం, ఆప్యాయత ఏపాటివో తెలుసు. కాని, అన్నను మార్చటానికి ప్రయత్నం చడు సరికదా, అతనితోపాటు తను కూడ వదిన మీద పెత్తనం చలాయిస్తుంది... సీత ఎంతో సహనంగల అమ్మాయి. అందులో సూదో వంతుసహనం విజయలో వున్నా తనింత బాధ పడేవాడు కాదు. సీతకు, విజయకు, స్వభావాలలో ఎంత తేడా!

---

ఒక పిచ్చాసుపత్రిలో పది వాళ్ళందరు సమావేశమైనారు. అందులో నుండి లేచి "మహాజనులారా! నేను రామాయణం చెబుతాను. వినండి!" అంటూ ఇవిధంగా చెప్పసాగాడు. సీతాదేవిని కుంభకర్ణుడు ఎత్తుకు పోయిన తరువాత శ్రీరాముడు సీత జాడకై అరణ్యములు గాలించుచుండగా నారదుడు కనిపించాడు. నారదా, సీత జాడ తెలుసుకొని రమ్మనగా నారదుడు గాలించాడు. ఆఖరున సీతాదేవి అయోధ్యలో కవిపించగా ఆమె ఉంగరము నారదుడు తీసుకొని వెళ్ళి నరసింహస్వామికి ఇచ్చాడు. అప్పుడు నరసింహస్వామి విగ్రహము, పరుసరాముని పిలిచి రావణాసురున్ని సంహరించి రమ్మనగా పరుసరాముడు వెళ్ళి రావణాసురున్ని సంహరించాడు. ఆ తరువాత అందరూ క్షేమముగా వున్నారు. ఈ విధంగా రామాయణం ముగిసింది

—యం. శంకర్‌రెడ్డి, బెల్లంపల్లి